గర్భిణులకు సామూహిక సీమంతం

గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న సూపర్‌వైజర్ రవిత

రామంతాపూర్, ఏప్రిల్ 16: ఉప్పల్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ నారాయణ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణులకు సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణులకు పౌష్టికాహారంపై రామంతాపూర్ సెక్టర్ సూపర్ వైజర్ రవిత అవగాహన కల్పించారు.

అయ్యప్ప ఆలయానికి కార్పొరేటర్ విరాళం

ఆలయ ప్రతినిధులకు చెక్కు అందిస్తున్న బన్నాల ప్రవీణ్

రామంతాపూర్,ఏప్రిల్ 16: రామంతపూర్ గోఖలేనగర్‌లో ఆలయ పునర్నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయానికి రూ.1,00,116లు విరాళాన్ని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బుధవారం ఆలయ ప్రతినిధులకు చెక్కు రూపంలో అందించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వరరావు, దయాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి,జగన్,ప వన్ శ్యామ్, బంటీ గౌడ్, ప్రధాన అర్చకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

రామంతాపూర్ ఏప్రిల్ 16: రాజీవ్ యువ వికాసంలో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ హబ్సిగూడ డివిజన్ బీసీ నాయకులు కరిపే పవన్‌కుమార్ మంగళవారం బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ను కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

జవహర్‌నగర్, ఏప్రిల్ 16: జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కమిషనర్ వసంత ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈ మాధవచారి, ఆర్ఓ వెంకటేశం, సీనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, వార్డు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన కమిషనర్ ఎన్ వసంత

మేడ్చల్‌లో భౌ..భౌ

- దాడులకు తెగబడుతున్న వీధికుక్కలు
- భయాందోళనకు గురవుతున్న ప్రజలు

మేడ్చల్‌లోని ఓ వీధిలో గుంపులుగుంపులుగా తిరుగుతున్న వీధికుక్కలు

మేడ్చల్, ఏప్రిల్16: మేడ్చల్‌లో రోజురోజుకు కుక్కల బెడద పెరిగిపోతుంది. వీధి కుక్కలు జనంపైకి ఇష్టానుసారంగా చెలరేగిపోయి దాడి చేసి, గాయపరుస్తున్నాయి. ఏ వీధిలో చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా కనిపిస్తున్నాయి. వీధి వెంట వెళ్లే వాహనదారులు, పాదచారులపై దాడికి తెగబడుతున్నాయి. చిన్నపిల్లలు, మహిళలైతే కుక్కలు ఎక్కడి నుంచి వచ్చి దాడి చేస్తాయోనని భయం భయంగా వీధుల్లో తిరుగుతున్నారు. ఇటీవల ఒకే రోజు మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కింది బస్తీలో ఒకరిని, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ గౌడవెల్లి గ్రామంలో నలుగురిపై దాడి చేశాయి.

అయినా అధికారులు చలనం లేదు. కుక్కలను అరికట్టడానికి అవసరమైన చర్యలను పూర్తిస్థాయిలో తీసుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీధి కుక్కలను అరికట్టడానికి రెండు మున్సిపాలిటీల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వీధి కుక్కలను అరికట్టాలి

వీధి కుక్కలను అరికట్టాలి. వీధుల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తున్న కుక్కల వల్ల భయాందోళనకు గురి కావాల్సి వస్తుంది. దారి వెంట వెళ్తుంటే మీదికి వస్తున్నాయి. కొన్నిసార్లు కరిచి, గాయపరుస్తున్నాయి. చిన్న పిల్లలను ఒంటరిగా బయటకు పంపాలంటే భయపడాల్సి వస్తుంది.

-నర్సింగరావు, కుమ్మరి బస్తీ,

ఎండా కాలంలో జాగ్రత్తగా ఉండాలి

ఎండా కాలంలో కుక్కలతో జాగ్రత్తగా ఉండాలి. శస్త్రచికిత్సలతో వీధి కుక్కల సంతానాన్ని చాలా వరకు అరికట్టాం. వెయ్యి కుక్కల వరకు శస్త్రచికిత్సలు నిర్వహించాం. ఎండా కాలంలో వేడి ఎక్కువగా ఉండటం, నీరు, ఆహారం దొరకకపోవడంతో పిచ్చెక్కినట్టు వ్యవహరించి, దాడికి పాల్పడుతాయి. మున్సిపాలిటీ ద్వారా కుక్కల కోసం నీళ్ల అందించే కార్యక్రమాన్ని గతేడాది ప్రారంభించాం. ఈ సారి కూడా ఆ ఏర్పాట్లను కొనసాగిస్తాం. ప్రజలు కూడా ఆహారం, నీరు అందించడం కుక్కలను కరవకుండా అరికట్టవచ్చు.

-నాగిరెడ్డి, కమిషనర్, మేడ్చల్ మున్సిపాలిటీ

వృద్ధురాలి హత్య కేసులో నిందితుడి అరెస్టు

చర్లపల్లి, ఏప్రిల్ 16: ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని హత్య చేసిన ఘటనలో ఓ బాలున్ని అరెస్టు చేసిన ఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం రాజస్థాన్ రాష్ట్రం కు చెందిన ఓ బాలుడు బతుకుదెరువు కోసం నాలుగు సంవత్సరాల క్రితం హైదరాబాద్‌కు వచ్చి హెచ్‌బీకాలనీలోని ఓ హార్డ్‌వేర్ షాప్‌లో పనిచేస్తూ కమలాదేవి(70) నివాసంలో అద్దెకు ఉంటున్నాడు. కాగా తన నివాసంలో అద్దెకు ఉంటున్న ఆ బాలున్ని అద్దె విషయంతో పాటు చెత్త తరలింపు క్రమంలో కమలాదేవి కోపగించుకోవడంతో కమలాదేవిపై ఆ బాలుడు కక్ష పెంచుకున్నాడు. కమలాదేవిని ఎలాగైన చంపాలని నిర్ణయించుకొని పథకం ప్రకారం ఈనెల 11న రాత్రి కమలాచౌదరి చంపాలని ఉద్దేశంలో ఆమె ఉంటున్న ఉంటే పోర్షన్‌కు వెళ్లి తనను పనిలో నుంచి తొలగించారని తలుపు తీయాలని కోరడంతో ఆమె తలుపు తీసింది. అనంతరం అకలి వేస్తుందని చెప్పడంతో ఆమె రోటీ చేసి ఇస్తుండగా తలుపు పక్కన ఉన్న ఇనుప రాడుతో తలపై మోదడంతో ఆమె కిందపడిపోవడంతో వెంటనే ఆ బాలుడు పక్కనే ఉన్న చీరతో గొంతు చుట్టూ బిగించి అనంతరం తన సెల్‌ఫోన్‌లో కమలాచౌదరి కనిపించేలా వీడియో ఆన్‌చేసి ఆమెపై నృత్యం చేశాడు. అనంతరం ఆమె మెడకు చీరతో గట్టిగా బిగించి కిటికి గ్రిల్‌కు కట్టాడు. అక్కడ వస్తువులను పారవేసి గుర్తు తెలియని దుండగులు చంపిన విధంగా గదిని రూపొందించి అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం యథావిధిగా పనిచేసుకుంటూ అతని స్నేహితులైన సురేందర్, మహావీర్ సింగ్, విజయ్‌సింగ్‌లకు కమలాచౌదరిపై తీసిన వీడియోలను పంపిం చి అక్కడి నుంచి పారిపోయేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు రైల్వేస్టేషన్‌కు చేరుకొని ఆ బాలున్ని అరెస్టు విచారించడంతో వృద్ధురాలిని హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆ బాలుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా నాటక రంగ దినోత్సవం

రామంతాపూర్ ,ఏప్రిల్ 16 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వీరేశం లింగం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రసాద్ ,సమన్వయ కర్త కె.గీత,తెలుగు విభాగాధిపతి జె.విశ్వనాథ్ కుమార్ ,తెలుగు అధ్యాపకులు పి.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్ రవి.

'దాసోజు'కు శుభాకాంక్షల వెల్లువ



కాప్రా : ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, సాయిజెన్ శేఖర్

పీర్జాదిగూడ: ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకరాం చేసిన దాసోజు శ్రవణ్ కుమార్‌ను బుధవారం నాంపల్లిలోని రెడ్ రోస్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి,నాయకులు, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మల్కాజిగిరి: తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ దాసోజు శ్రవణ్‌కుమార్ బుధవారం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయడంతో ఆయనను కలిసి శుభాకాంక్షలు చెబుతున్న జిల్లా బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ రామచెర్లనర్సింగ్

ఎంబీఏ పరీక్ష జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్మెంట్), ఎంబీఏ (టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్మెంట్) తదితర కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్కు రూ.10,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వివరాలకు ఓయూ వెబ్సైట్ www. osmania. ac. inలో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పీఎస్.వై.డి. క్లినికల్ సైకాలజీ రెండు, మూడో సంవత్సరం రెగ్యులర్, బ్యాక్ లాగ్, ఎంఫిల్ ఇన్ క్లినికల్ సైకాలజీ సెకండ్ పార్ట్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 22వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

డిగ్రీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల వన్ టైం చాన్స్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీఎస్ డబ్ల్యూ తదితర కోర్సుల అన్ని సెమిస్టర్ల వన్ టైం చాన్స్ పరీక్ష ఫీజును వచ్చే నెల 19వ తేదీ వరకు చెల్లించవచ్చని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 29వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. 2016-17 విద్యాసంవత్సరంతో పాటు ఆ తరువాత డిగ్రీ కోర్సుల్లో చేరిన వారు ఈ వన్ టైం చాన్స్ పరీక్షలకు హాజరయ్యేందుకు అర్హులని వివరించారు. సాధారణ పరీక్ష ఫీజుతో పాటు ఒక్కో పేపర్ కు రూ.2,000 చొప్పున అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పరీక్షలను జూన్ నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

బీఈ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ బీఈ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (సీబీసీఎస్) ఏఐసీటీఈ కోర్సులు, బీఈ (నాన్ సీబీసీఎస్) కోర్సుల సెమిస్టర్ మెయిన్, బ్యాక్ లాగ్‌పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను సంబంధిత కళాశాల నుంచి రెండు వారాల తర్వాత పొందవచ్చు అని చెప్పారు. ఈ రీవాల్యుయేషన్ కు ఒక్కో పేపర్కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 26వ తేదీలోగా టీఎస్ ఆన్లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ. 200 అపరాధ రుసుముతో ఈ నెల 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందగోరేందుకు ఒక్కో పేపర్ కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 28వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

నిరుద్యోగ యువతకు నాలుగు నెలల శిక్షణ

అడ్డగుట్ట, ఏప్రిల్ 16: అప్స టెక్ మహేంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నాలుగు నెలల పాటు శిక్షణను అందిస్తున్నట్లు హబ్సిగూడ సెంటర్ సమన్వయకర్త పురుషోత్తం గోపి బుధవారం ప్రకటనలో తెలియజేశారు. 20 -27 ఏళ్ల వయసు గల బీఎస్సీ, ఎమ్మెల్సీ, బీఫార్మ, ఎంఫార్మా, బీకామ్,ఏంకామ్ విభాగాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినులకు మెడికల్ కోడింగ్ లో (మెడికల్ టెర్మినాలజీ, హ్యూమన్ అనాటమీ, పిసియాలజీ, ఐసీడీ-10 సిపిటి, హెచ్‌సిపీటి, ఆర్ సి ఎం)బిల్లింగ్ టెర్మినాలజీ, ఎమ్మెస్ ఆఫీస్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, ఇంగ్లీష్ టైపింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ లో శిక్షణను అందించి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు 915499 0132, 91549 90131, 91549 90130 నెంబర్లకు సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

హక్కుల సాధనకు ఉద్యోగుల జేఏసీ ఏర్పాటు

కార్యక్రమంలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ రవిప్రకాశ్

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 16 : ఉద్యోగుల హక్కుల సాధన, ఒత్తిళ్లను ఎదుర్కొనేందుకు ఐక్యంగా ఉద్యమించాలని సంయుక్త ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) నిర్ణయించింది. జిల్లాలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన నాన్ గెజిటెడ్ ఆఫీసర్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులపై పెరుగుతున్న ఒత్తిళ్లు, వాగ్దానాల అమలులో జాప్యం, ఆర్థిక సమస్యల నేపథ్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనర్ల సంఘాలు ఒకటిగా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర సాధన కోసం ఉద్యోగ సంఘాలు జేఏసీ కింద ఏకతాటిపై పోరాడినట్లే, ఇప్పుడు మళ్లీ ఉద్యోగుల హక్కులను, ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు పోరాటం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేనునెలలు గడిచినా, ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీగా పేర్కొన్న పీఆర్సీ, డీఏలు, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలన్న డిమాండ్‌కు ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదన్నారు. ఉద్యోగుల ఆరోగ్య సమస్యలకు సంబంధించి మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు పెండింగ్‌లో ఉండడం, క్యాష్‌లెస్ ఆరోగ్య కార్డుల అమలు చేయలేదన్నారు. జీపీఎఫ్‌లు కూడా సమయానికి జమ చేయడం లేదని, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ కూడా ఇంకా కార్యరూపం దాల్చలేదని తెలిపారు. 317 జీవో బాధితుల సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

జేఏసీ కార్యవర్గం

జేఏసీ చైర్మన్‌గా రవి ప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా జి.వినోద్ కుమార్, రామేశ్వర్ గౌడ్, భరత్‌కుమార్, కురుమూర్తి, కో చైర్మన్‌లుగా వెంకటేశ్వర్లు, జయసింహారెడ్డి, సుధాకర్, రాఘవేందర్, రాజు, శ్రీనివాస్, మోహన్‌రావు, సంతోషి, కేశర్ రవికుమార్, సృజన, జగదీశ్వర్, రాజ్‌కుమార్, వైస్ చైర్మన్‌గా సామ్యూల్ పాల్, విజయలక్ష్మి, ఆనంద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మదన్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, ప్రచార కార్యదర్శిగా రవీందర్, కార్యదర్శులుగా గిరికాంత్, బ్రహ్మచారి, శ్రీనివాస్ రెడ్డి, రమేశ్, శ్రీనివాస్, వినోద్‌కుమార్, నజీమా, సునీత, భాస్కర్ గౌడ్, కార్తీక్, యాదగిరి, మాణిక్యం, వేణుగోపాల్, శ్రీధర్, రవియాదవ్‌లు ఎన్నుకున్నారు.

అస్తి కోసం బావమరిది హత్యకు కుట్ర

పోలీసుల అదుపులో బావ, సోదరి మరో నలుగురు

ఘట్ కేసర్, ఏప్రిల్ 16: ఆస్తికోసం బామ్మర్ది హత్యకు కుట్ర పన్ని దుండగులతో రెక్కీ నిర్వహించిన బావ సోదరితో పాటు నలుగురు దుండగులను అరెస్టు చేసిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం... పోలీస్ స్టేషన్ పరిధి అంకుషాపూర్‌కు చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి బోనాల పెంటయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు బోనాల రాజశేఖర్ అంకుశాపూర్ మాజీ ఉపసర్పంచ్, చిన్న కుమారుడు బోనాల ఈశ్వర్, అతని కుమార్తె లావణ్యను 2009లో గచ్చిబౌలి మసీద్ బండకు చెందిన మేడ్చల్ శ్రీనివాస్ తో వివాహం జరిగింది. వివాహ సమయంలో రూ.12లక్షల నగదుతో పాటు బంగారు ఆభరణాలు ఇచ్చారు. 2020లో ఎకరం భూమిని అప్పగించి రిజిస్ట్రేషన్ కూడా చేశారు. పెంటయ్య ఉద్యోగ విరమణ పొందిన తరువాత వచ్చిన డబ్బుల్లో తనకు వాటా కావాలని శ్రీనివాస్, లావణ్యలు తండ్రి పెంటయ్య, ఆయన కుమారులపై గొడవకు దిగారు. దీంతో డబ్బులు ఇవ్వమని చెప్పడంతో బావ,బామ్మర్థుల మధ్య ఆస్తి తగాదాలు తీవ్రమయ్యాయి. బావమరుదుల ఆస్తిలో వాటా కావాలని బావ శ్రీనివాస్ సోదరి లావణ్యతో కోర్టులో కేసు వేయించాడు. ఆస్తిఇచ్చేందుకు బామ్మర్దులు నిరకరిస్తుండటంతో కక్ష పెంచుకున్న బావ శ్రీనివాస్ టోలిచౌకికి చెందిన నలుగురు దుండగులు ఇర్ఫాన్, సల్మాన్, సాహిల్ మరో బాలుడితో హత్య చేసేందుకు ఒప్పందం కూర్చుకున్నారు. అందుకోసం రూ. 15 వేలు గూగుల్ పే ద్వారా ఇర్ఫాన్‌కు అడ్వాన్స్‌గా పంపించాడు. బుధవారం ఉదయం నలుగురు దుండగులు మాస్కులు ధరించి అంకుషాపూర్‌లోని రాజశేఖర్, ఈశ్వర్‌ల ఇంటి వద్ద అనుమానాస్పద స్థితిలో తిరుగుతుండగా అనుమానం వచ్చిన స్థానికులు పట్టుకుని ప్రశ్నించటంతో పొంతన లేని సమాధానం చెప్పారు. నిందితుల ఫోన్‌లో చిన్న బామ్మర్ది ఈశ్వర్ ఫొటో, లోకేషన్‌ను శ్రీనివాస్ వాట్సప్ ద్వారా ఇర్ఫాన్ పంపించినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకోని వారి నుంచి సెల్‌ఫోన్లు, బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ శ్రీనివాస్ తమను పంపించినట్లు ఈశ్వర్, రాజశేఖర్‌ల కదలికలపై రెక్కీ నిర్వహించాలని చెప్పినట్లు విచారణలో ఇర్ఫాన్ ఒప్పుకున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు బావ శ్రీనివాస్, సోదరి లావణ్య తోపాటు నిందితులను అదుపులోకి తీసుకోని విచారిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

శామీర్‌పేట : అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎన్. వెంకట రమణ రెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మండలంలోని మురహరి పల్లి గ్రామంలోని బ్లూండల్ అపార్ట్‌మెంట్‌లో నివాసితులకు అగ్ని ప్రమాదాల నివారణపై బుధవారం అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో అపార్ట్ మెంట్ నివాసితులు, ఫ్లాట్ యజమానులు, ప్రజలు పాల్గొన్నారు.

ఈడీసీ విభాగాన్ని ప్రారంభించిన హోలీ మేరీ

సమావేశంలో మాట్లాడుతున్న టీ వర్క్స్ సీఈఓ జోగిందర్ తనికెళ్ల

సిటీబ్యూరో: హోలీ మేరీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీ వర్క్స్ సీఈఓ జోగిందర్ తనికెళ్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను వ్యాపార రంగాల్లో ప్రోత్సహించడానికి ఈ విభాగం మౌలిక వసతులు కల్పిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్ఏ చైర్మన్ కిషన్, రోహిత్ పడ్యాల్, అబ్రర్ అహ్మద్, రాహుల్ రెడ్డిపాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

అల్లాపూర్ సొసైటీలు పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

మియాపూర్,ఏప్రిల్ 16: కాలనీలలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాసరావు పేర్కొన్నారు .మరుగు సమస్య లేకుండా చేస్తామన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అల్లాపూర్ సొసైటీలో అధికారులు ,కాలనీవాసులతో కార్పొరేటర్ శ్రీనివాసరావు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో డ్రైనేజీ సమస్యతో పాటు ,వీధి దీపాల సమస్యను కాలనీవాసులు కార్పొరేటర్ కి విన్నవించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఇప్పటికే డివిజన్ పరిధిలోని అన్ని కానీ నీలలో యూజీడి నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఈ కాలనీలో కూడా విస్తరించి మురుగు రహదారులపై రాకుండా నియంత్రిస్తామన్నారు. వెలుగని వీధి దీపాల స్థానంలో కొత్తవాటివి ఏర్పాటు చేయాలని అధికారులకు కార్పొరేటర్ శ్రీనివాసరావు సూచించారు కాలనీలకు అనునిత్యం అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక వసతుల కల్పనను చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. ఈ ప్రియాంక నరేందర్, సుధాకర్ ,కాలనీవాసులు పాల్గొన్నారు

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

శామీర్‌పేట: మజీద్‌పూర్ గ్రామానికి చెందిన కనిశెట్టి సుందర్‌రావు సతీమణి కనిశెట్టి శోభ బుధవారం అకాల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్ తుంకి రమేశ్ రూ.10 వేలు, మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి రూ.5000 వేలు, సేవా సమితి ఆధ్వర్యంలో రూ.5000 సుధాకర్, సత్యనారాయణ, కృష్ణ, వెంకటేశ్, రమేశ్, నరేందర్, వినయ్‌రాజులు ఆర్థిక సాయం అందజేశారు. బాధితకుటుంబాకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేశ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడూరి నర్మద, తుంకి స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకుడు కుడుముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

గోపాల్ (ఫైల్)

పీర్జాదిగూడ ఏప్రిల్ 16 : వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం .... బోడుప్పల్ నవోదయ కాలనీలో నివాసముంటున్న జటావత్ గోపాల్ (39) స్థానికంగా గార్డెన్ వర్క్ చేస్తుంటాడు. ఈనెల 11న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆచూకీ వెతికినా ఫలితం లేకపోవడం బుధవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE 1st ADDL. JUNIOR CIVIL JUD